ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 28.09.2024 సమయం : 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. **యునైటెడ్ nations జనరల్ అసెంబ్లీలో జమ్మూ కాశ్మీర్ ని ప్రస్తావించినందుకు మన దేశం పాకిస్తాన్ ను తీవ్రంగా విమర్శించింది.**
2. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు హైదరాబాద్ సందర్శిస్తున్నారు. నల్సార్ విశ్వ విద్యాలయం స్నాతకోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొంటారు.
3. దసరా దీపావళి చాట్ పూజ పండుగ కాలం సందర్భంగా భారత రైల్వేలు రానున్న కొద్ది రోజుల్లో 6 వేలకు పైగా ప్రత్యేక రైలు నడపనున్నాయి.
4. **భారత బంగ్లాదేశ్ జట్ల మధ్య రెండో క్రికెట్ టెస్ట్ లో ఈరోజు రెండో రోజు ఆట వర్షం కారణంగా ఆలస్యమైంది.**

----------

**INDIA REPLY AT UNGA**: యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ సమావేశాల్లో జమ్మూ కాశ్మీర్ ను ప్రస్తావించినందుకు భారత్ పాకిస్తాన్ ప్రధానమంత్రి షాబాజ్ షరీఫ్ ను తీవ్రంగా విమర్శించింది. జనరల్ అసెంబ్లీలో జవాబు ఇస్తూ భారత్, సైన్యం నడిపించే ఒక దేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం పై దాడి చేయడం విచారకరమని, ఉగ్రవాదానికి మాదక ద్రవ్యాల వాణిజ్యం సరిహద్దు ఆవల ఇతర దేశాల్లో నేరాలు జరిపేందుకు భౌగోళికంగా పేరు మోసిన దేశం ప్రజాస్వామ్యాల పైన దాడి చేయడం హాస్యాస్పదమని భారత్ దౌత్యవేత్త భవిక మంగళానందన్ అన్నారు. జనరల్ అసెంబ్లీలో ఒక సమావేశంలో మాట్లాడుతూ ఆమె పాకిస్తాన్ సరిహద్దు ఆవల ఉగ్రవాదాన్ని తన పొరుగు దేశాలపై ఆయుధంగా వాడుతున్న విషయం ప్రపంచవ్యాప్తంగా తెలుసని వ్యాఖ్యానించారు. భారత పార్లమెంట్ భారత ఆర్థిక రాజధాని ముంబై మార్కెట్లు తీర్థయాత్ర మార్గాలపై పాకిస్తాన్ గతంలో దాడి జరిపిందని, ఈ జాబితా ఎంతో పొడవైనదని ఆమె పేర్కొన్నారు. అటువంటి దేశం హింస గురించి మాట్లాడడం ఎంతో విచారకరమని ద్వంద్వ వైఖరిని చూపుతోందని మంగళానందన్ అన్నారు. పాకిస్తాన్, జమ్మూ కాశ్మీర్ పరిస్థితిని ఉద్రిక్తంగా మార్చేందుకు ఉగ్రవాదాన్ని ఆయుధంగా ఎప్పటి నుంచి ఉపయోగిస్తుందని, అయితే జమ్మూ కాశ్మీర్ భారత్ లో అంతర్భాగమని ఆమె స్పష్టం చేశారు. భారత్ పై సరిహద్దు ఆవలి ఉగ్రవాదం వల్ల తీవ్ర పరిణామాలు ఉంటాయని పాకిస్తాన్

గుర్తించాలని ఆమె చెప్పారు.

**PRESIDENT:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు హైదరాబాద్ సందర్శిస్తున్నారు. ఈ ఉదయం బేగంపేట విమానాశ్రయం చేరుకున్న రాష్ట్రపతికి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క స్వగతం పలికారు. రాష్ట్రపతి నల్సార్ విశ్వ విద్యాలయం స్నాతకోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొంటారు. స్నాతకోత్సవ ప్రసంగం చేస్తారు. గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సుప్రీకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పీఎస్ నర్సింహ ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం చాన్స్ లర్ జస్టిస్ అలోక్ అరాదే సభకు అధ్యక్షత వహిస్తారు. వైస్ చాన్స్ లర్ శ్రీ కృష్ణ దేవరావువిశ్వవిద్యాలయం వార్షిక నివేదికను సమర్పిస్తారు. బొల్లారం లోని రాష్ట్రపతి నిలయంలో ఏర్పాటవుతున్న 8 రోజుల భారతీయ కళా మహోత్సవ్ ను రాష్ట్రపతి ఈ సాయంత్రం ప్రారంభిస్తారు. అస్సాంతోపాటు మరో ఏడు ఈశాన్య రాష్ట్రాల సాంస్కృతిక, సాంప్రదాయ కళా వైభవాన్ని ఈ మహోత్సవ్ లో ప్రదర్శిస్తారు. దాదాపు 4 వందల మంది కళాకారులు, చేతివృత్తుల నిపుణులు ఈ ఉత్సవంలో పాల్గొని, ఈశాన్య రాష్ట్రాల కళా వైభవాన్ని హైదరాబాద్ కు పరిచయం చేయనున్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణతో సహ్ 9 రాష్ట్రాల గవర్నర్లు, కేంద్ర సాంస్కృతిక శాఖ, ఈశాన్య ప్రాంతాల అభివృద్ధి శాఖల మంత్రులు, ఉన్నతాధికారులు హాజరవుతారు. ఇందుకు సంబంధించి 8 రాష్ట్రాల ప్రత్యేక సాంస్కృతిక, కళా ప్రదర్శన కోసం ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేశారు.

**JAISHANKAR - BIMSTEC MEETING:** బీమ్ స్టెక్ కూటమీ విదేశాంగ మంత్రుల సమావేశానికి మన విదేశీ వ్యవహారాల మంత్రి డాక్టర్ జయశంకర్ అధ్యక్షత వహించారు. త్వరలో జరగనున్న భీమ్ స్టెక్ నాయకుల శిఖరాగ్ర సదస్సుకు ముందుగా విదేశీ వ్యవహారాల మంత్రుల సమావేశం న్యూయార్క్ లో జరిగింది. ఆరోగ్యం ఆహార భద్రత వాణిజ్యం పెట్టుబడి అర్థం వ్యవస్థ ఇంధన రంగాల్లో భారత్ కు బీమ్స్ టెక్ దేశాలతో కల సహకారాన్ని తాను సమీక్షించాలనని విదేశాంగ మంత్రి తెలియచేశారు. ఈ సమావేశంలో భౌతిక సముద్ర డిజిటల్ కనెక్టివిటీని గురించి సమీక్షించి సామర్థ్యాల పెంపు నైపుణ్యాల అభివృద్ధి ప్రజా సంబంధాల పెంపు కోసం తీసుకోవలసిన చర్యలు అందుబాటులో ఉన్న అవకాశాలను కూడా ఈ సమావేశంలో సమీక్షించారు. బీమ్ స్టెక్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయాలన్నది ఒక సమిష్టి సంకల్పమని బిమ్స్టెక్ దేశాలతో నేహిబర్ హుడ్ ఫస్ట్ విజన్ సాగర్ ఆక్ట్ ఈస్ట్ విధానాలకు అనుగుణంగా మరిన్ని ఎక్కువ సందర్భాల్లో సంబంధాలు పెట్టుకోవాలని భారత్ గుర్తించిందని జయశంకర్ చెప్పారు.

**J&K-ENCOUNTER:** జమ్మూ కాశ్మీర్లోని కులగాం జిల్లాలో ఆడిగం గ్రామంలో ఈ ఉదయం ఉగ్రవాదులు భద్రతా దళాలకు మధ్య ఎన్కౌంటర్ జరిగింది. సంయుక్త దళాళ బృందం ఆ ప్రాంతంలో ఉగ్రవాదులు దాగి ఉన్నట్లు సమాచారం అందుకొని గాలింపు చర్యలు ప్రారంభించింది. అయితే అనుమానిత ప్రదేశానికి సంయుక్త భద్రతా బృందం చేరుకుంటుండగా, అక్కడ దాగి ఉన్న ఉగ్రవాదులు వారిపై కాల్పులు జరపడంతో ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి. ఆ ప్రాంతంలో ఇద్దరు లేదా ముగ్గురు ఉగ్రవాదులు చిక్కుకొని ఉన్నారని భావిస్తున్నారు మరిన్ని వివరాలు అందవలసి ఉంది.

**REV RAILWAYS-SPECIAL TRAINS:** దసరా దీపావళి చాట్ పూజ పండుగ కాలం సందర్భంగా భారత రైల్వేలు రానున్న కొద్ది రోజుల్లో 6 వేలకు పైగా ప్రత్యేక రైలు నడపనున్నాయి. అక్టోబర్ 1 నవంబర్ 30వ తేదీ మధ్య ఈ ప్రత్యేక రైళ్ళు నడుస్తాయి. లక్షలాది మంది ప్రయాణికుల సౌకర్యార్థం ప్రతి ఏడాది పండుగ కాలంలో భారత రైల్వేలు ప్రత్యేక రైళ్ళు నడిపిస్తాయి. గత ఏడాదితో పోలిస్తే ఈసారి ఈ రైళ్ళ సంఖ్య గణనీయంగా పెంచారు. గత ఏడది ఇదే కాలంలో 4429 ప్రత్యేక రైలు సర్వీసులు నడపగా ఈసారి ఈ సంఖ్యను 6 వేలకు పెంచారు. ప్రత్యేక రైళ్లతో పాటు ఈ ఏడాది 108 రైళ్ళకు అదనంగా జనరల్ కోచ్ లు చేర్చాలని కూడా నిర్ణయించారు. ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని 12,500 అదనపు కోచ్ లు మంజూరు చేసారు. కోటి మంది ప్రయాణికులు పండగ కాలంలో ఇళ్లకు వెళ్లేందుకు ఈ రైలు సేవలు ఏర్పాటు చేశారు.

**PM, HM - BHAGAT SINGH:** షహీద్ భగత్సింగ్ జయంతి సందర్భంగా ఈరోజు ప్రధానమంత్రి నరేంద్రమోదీ హోం మంత్రి అమిత్ షా ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. భగత్ సింగ్కు శ్రద్ధాంజలి ఘటిస్తూ ప్రధానమంత్రి అమరవీరుడైన భగత్ సింగ్ మాతృభూమి ఆత్మగౌరవం కాపాడేందుకు తన జీవితాన్ని త్యాగం చేశారని పేర్కొన్నారు. విప్లవకారుడైన భగత్ సింగ్ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా స్వరం ఎత్తి నిరసన తెలియజేయడమే కాక, దేశ బంగారు భవిష్యత్తు స్వేచ్ఛ కోసం తన ప్రాణాన్ని అంకితం చేసారని అమిత్ షా అన్నారు. భగత్ సింగ్ త్యాగం అని నిప్పు రవ్వ పెద్ద అగ్ని జ్వాలగా మారి మన దేశం మొత్తంలో స్వాతంత్ర సమరం వెల్లువెత్తిందని హోం మంత్రి పేర్కొన్నారు.

బీహార్లో కోసి గండక్ ఆనకట్టల ద్వారా ఈరోజు పెద్ద మొత్తంలో నీరు విడుదల చేసే అవకాశం ఉన్నందువల్ల ఆకస్మిక వరదలు వచ్చే ప్రమాదం ఉందని జల వనరుల శాఖ అప్రమత్తత ప్రకటించింది. నేపాల్ లో కోసి గండక్ నదుల పరీవాహక ప్రాంతాల్లో అతి భారీ వర్షం కారణంగా ఈ ఆనకట్టలో భారీగా వరద నీరు వచ్చే చేరింది. ఆనకట్టల దిగువ ప్రాంతంలో ఈరోజు ఆరు లక్షల క్యూసెక్కుల వరకు నీరు విడిచి పెడతామని అధికారులు చెప్పారు. దీనివల్ల పశ్చిమ చంపారణ్ తూర్పు చంపారణ్ గోపాలగంజ్ సుపాల్ సహర్సా

మొదలైన జిల్లాల్లో వరదలు వచ్చే ప్రమాదం ఉంది. విపత్తు నిర్వహణ విభాగాలను అప్రమత్తం చేశామని సుపాల్ జిల్లా కలెక్టర్ కౌశల్ కుమార్ తెలియజేశారు. జిల్లా యంత్రాంగం లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు వెళ్ళవలసిందిగా హెచ్చరికలు జారీ చేసిందని ఆయన చెప్పారు.

**IMD-WEATHER:** ఇదిలా ఉండగా ఉత్తరప్రదేశ్లో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షం కురుస్తుందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. మహారాష్ట్ర గుజరాత్ పశ్చిమ బెంగాల్లో హిమాలయ సానువుల దిగువ ప్రాంతం సిక్కిం బీహార్ లో కూడా అక్కడక్కడ ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయి రేపు అస్సాం మేఘాలయలో వర్షాలు కురుస్తాయి.

**GUNNERS DAY**: భారత సైన్యం ఈరోజు 198వ గన్నర్స్ డే జరుపుకుంటుంది. భారత సైన్యంలో తొలి ఆర్టిలరీ యూనిట్ 5 బాంబే మౌంటెన్ బ్యాటరీ 1827లో ఇదే రోజున స్థాపించబడింది ఆకాశవాణి వార్త విభాగానికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇస్తూ ఆర్టిలరీ డైరెక్టర్ జనరల్ లెఫ్టినెంట్ జనరల్ అదోష్ కుమార్ ఆర్టీలరీ రెజిమెంట్ ఆత్మ నిర్భరత ఆధారంగా ప్రస్తుతం ఆధునికీకరణ చెందుతుందని, సాంకేతికంగా ఆధునికంగా యుద్ధ సన్నద్ధత కలిగిన దళంగా ఆర్డినరీ దళాన్ని మలుస్తున్నామని చెప్పారు. 155 ఎంఎం ఆర్టిలరీ గన్ ఆధునికీకరణతో పాటు అల్ట్రా లైట్ HOWITZER శతఘ్నులు k9 వజ్ర సారంగ తుపాకులు మొదలైన అత్యాధునిక వ్యవస్థలను తమ దళంలో ప్రవేశపెట్టనున్నట్లు ఆయన చెప్పారు. భారతదేశంలో తుపాకులు శతఘ్నులను 14 వ శతాబ్దంలో బహమని రాజులు విజయనగర సామ్రాజ్యంపై దక్కన్ యుద్ధం జరిపిన సమయంలో మొదటిసారిగా ఉపయోగించరు. మొఘల్ సామ్రాజ కాలంలో విస్తృతంగా తుపాకుల వినియోగం జరగగా మరాఠాలు, హైదర్ అలీ టిప్పు సుల్తాన్ మహారాజా రంజిత్ సింగ్ సిక్ దళం మొదలైన వారు ఆర్టీలరేని విస్తృతంగా ఉపయోగించారు.

**<u>PM-MANN KI BAAT</u>**: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతి నెల ఆకాశవాణి ద్వారా దేశ ప్రజలతో తన మనసులోని ఆలోచనలు పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం రేపు ఉదయం 11 గంటలకు ప్రసారమవుతుంది. ప్రతి నెలా ప్రసారమయ్యే ప్రసంగాల పరంపరలో ఇది 114వ సంచిక. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం వినవచ్చు. ప్రధానమంత్రి మన్ కీ బాత్ ప్రసంగం తెలుగు అనువాదం రేపు రాత్రి 8 గంటలకు పునఃప్రసారం అవుతుంది.

**CRICKET: INDIA BANGLADESH**: భారత బంగ్లాదేశ్ జట్ల మధ్య రెండో క్రికెట్ టెస్ట్ మ్యాచ్లో ఈవేళ రెండో రోజు ఆట వర్షం కారణంగా ఆలస్యమైంది. కాన్పూర్ లోని గ్రీన్ పార్క్ స్టేడియంలో ఈ మ్యాచ్ జరుగుతుంది మూడు వికెట్ల నష్టానికి 107 పరుగులతో బంగ్లాదేశ్ తన మొదటి ఇన్నింగ్స్ బ్యాటింగ్ పునః ప్రారంభించవలసి ఉంది.

In cricket, the start of play between India and Bangladesh has been delayed due to rain on day two of the second Test match at the Green Park Stadium in Kanpur. Bangladesh was to resume their first innings at the overnight score of 107 for three against India. For Bangladesh, Mominul Haque, with 40 runs, and Mushfiqur Rahim, with six runs, were at the crease when stumps were drawn yesterday. For the hosts, Akash Deep claimed two wickets, while Ravichandran Ashwin took one. India had won the toss and elected to field first.

The hosts are aiming for a clean sweep of the two-match series, having taken a 1-0 lead after defeating the visitors by a huge margin of 280 runs in the first Test in Chennai.

**PM, HM - BHAGAT SINGH:** Prime Minister Narendra Modi and Home Minister Amit Shah have paid their tributes to freedom fighter Bhagat Singh on his birth anniversary today. In a social media post, Mr Modi offered his salutations to Bhagat Singh and said that he was an immortal martyr who sacrificed his life to protect the self-respect of the motherland. The Home Minister Amit Shah said that Revolutionary Bhagat Singh Ji not only challenged British rule with a loud voice, but also sacrificed his life for the freedom and golden future of the country. Mr. Shah said that the spark of Bhagat Singh's sacrifice became such a great flame that the wave of freedom became more intense in the entire country.

**HURRICANE HELENE:** In the United States, the death toll from Hurricane Helene has risen to 43 in the southeastern part of the country as heavy flooding affected communities and emergency responders began large-scale rescue operations. Helene is now a tropical storm made landfall in Florida overnight on Thursday as a Category 4 hurricane. It is the most powerful storm on record to hit Florida's Big Bend and moved north into Georgia, Tennessee and the Carolinas after making landfall. Emergencies have been issued in the Southeast part of the country including Atlanta. Officials continued daring rescues with boats, helicopters and large vehicles to help those stranded in floodwaters including about 50 workers and patients who crowded on the roof of a flooded Tennessee hospital.

**BIHAR-HIGH ALERT:** In Bihar, the Water Resource Department has issued a high alert of flash flood as large volume of water discharge is likely through Kosi and Gandak Barrages. It comes after extremely heavy rainfall in the catchment areas of Kosi and Gandak rivers in Nepal. The Department has said more than six lakh cusecs of water discharge is expected today in the downstream from Kosi and Gandak Barrages. It is likely to affect West Champaran, East Champaran, Saran, Gopalganj, Supaul, Saharsa and other districts in the state. Talking to Akashvani News, District

Magistrate of Supaul, Kaushal Kumar said officials of the department have been alerted. He said district administration is alerting people in low-lying areas to shift to higher grounds. Principal secretary of Water Resources Department Santosh Kumar Mall held a review meeting last evening in view of the arising situation. Mr. Mall asked officials to remain vigilant and follow Standard Operating Procedure in view of the expected water discharge in Gandak and Kosi Basin. Leaves of engineering and other staffs of Water Resources Department has been cancelled.

**IMD-WEATHER:** The Indian Meteorological Department (IMD) has forecast heavy to heavy rainfall in Uttar Pradesh today. The IMD also predicted heavy rainfall at isolated places over Maharashtra, Gujarat, Sub Himalayan West Bengal, Sikkim, and Bihar today, and over Assam and Meghalaya tomorrow. Heavy rainfall is also expected over Madhya Maharashtra, Gujarat and Uttarakhand. In South India, these conditions will also prevail Tamil Nadu, Puducherry, Kerala, Karaikal and Mahe tomorrow. Meanwhile, the weather agency has predicted light to moderate rainfall over Himachal Pradesh, Punjab, Haryana, Chandigarh, Delhi, Rajasthan and West Uttar Pradesh during next 2-3 days. <><><>

**GUNNERS DAY**: Indian Army is celebrating 198th Gunners Day today. The day is celebrated to commemorate the raising of the first Indian Artillery Unit namely, 5 (Bombay) Mountain Battery on this day in 1827. In an exclusive interaction with Akashvani News, Director General of Artillery Lieutenant General Adosh Kumar emphasized that the Regiment of Artillery is on the modernisation drive based on the vision of Aatmnirbhar Bharat, and the vision for a technologically advanced and combat-ready force. Mr Kumar highlighted that key modernisation efforts included the standardisation of the 155mm artillery gun and the integration of advanced systems such as Ultra-Light Howitzers, K9 Vajra, and Sharang guns. Artillery was first used in India in the 14th Century by the Bahmani Kings during the Deccan War against Vijaynagar Kingdom. A force multiplier throughout the Mughal Period, and later during the reign of the Marathas, Hyder Ali, Tipu Sultan and the Sikhs under Maharaja Ranjit Singh, artillery has eternally been an arm to reckon with. The Regiment of Artillery, one of the largest Arms of the Indian Army, proved its mettle also during the operations of 1947-48, 1962, 1965, 1971 and 1999. After the Kargil conflict, Artillery has acquired further prominence and with its vast array of weapons, it is acknowledged as an significant "Arm of Decision". <><><>

**MAGGIE SMITH DEATH:** English actress Maggie Smith, considered one of the most prominent figures in British cinema, has passed away at the age of 89 in London. In the 21st century, she was widely recognised for her role as Professor Minerva McGonagall in the "Harry Potter" movies. Throughout her extensive career, Smith appeared in more than 50 films, showcasing her versatility in a wide range of roles. She gained significant recognition in 1969 when she won the Oscar for her

performance in "The Prime of Miss Jean Brodie," and she won the award again in 1978 for her supporting role in "California Suite." Additionally, she won four Emmy Awards and a Tony Award, making her one of the few performers to achieve the "Triple Crown of Acting."